ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:22.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పోలాండ్‌లో అధికారిక పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వార్సాలో పోలాండ్ ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ తో చర్చలు జరుపుతారు.
2. ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలోని ఓ కర్మాగారంలో జరిగిన పేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది.
3. బంగ్లాదేశ్ లో ప్రజల ఆర్థిక స్థితి, ద్రవ్యోల్బణం వంటి ఆరు ప్రధాన అంశాల్లో శ్వేత పత్రాన్ని ప్రచురించాలని తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది.
4. రానున్న నాలుగు రోజుల్లో దేశంలోని తూర్పు , పశ్చిమ , వాయువ్య మధ్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM-POLAND**

పోలాండ్‌లో అధికారిక పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు వార్సాలో పోలాండ్ ప్రధానమంత్రి డోనాల్డ్ టస్క్ తో చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు . పోలాండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడాతో మోదీ సమావేశం అవుతారు. గత రాత్రి వార్సాలోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ.... నేటి భారతదేశం ప్రతి ఒక్కరితో అనుసందానం అయ్యేందుకు ప్రయత్నిస్తోందని, అందరి అభివృద్ధి , సంక్షేమాన్ని కోరుకుంటుందని అన్నారు. ఈనాడు భారతదేశం విధానం అన్ని దేశాల తో తత్సంబందాలు కలిగి వుండేలా పురోగమిస్తోందని

చెప్పారు.  వివాదాల పరిష్కారానికి దౌత్య    చర్చల  ద్వారా  భారత్  కృషి చేస్తుందన్నారు . ఇప్పుడు ప్రపంచం భారత్‌ను విశ్వబంధువుగా గౌరవిస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పోలాండ్ పర్యటనకు వచ్చినట్లు మోదీ తెలిపారు. గత 45 ఏళ్లలో పోలాండ్‌లో భారత ప్రధానమంత్రి పర్యటించడం ఇదే తొలిసారి.

NSD

**AP INCIDENT / PREZ- PM**

ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలోని ఓ కర్మాగారంలో జరిగిన  పేలుడు ప్రమాదంలో మృతుల సంఖ్య 17కు పెరిగింది. ప్రమాదం జరగడానికి కారణాలపై దర్యాప్తుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ ఘటనలో ఫ్యాక్టరి యాజమాన్యానిదే అని తెలితే కఠిన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించారు. ఈ ప్రమాదం జరిగిన తర్వాత చంద్రబాబు నాయుడు గత రాత్రి జిల్లా అధికారులు, పారిశ్రామికవేత్తలు, ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, మంత్రులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతున్న వారి పరిస్థితిని అధికారులు  – ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులకు అవసరమైన అన్ని రకాల వైద్య సహాయం అందించాలని వైద్యులను, సంబంధిత ఇతర శాఖలన్నింటిని కోరారు. ఇదిలా ఉండగా చంద్రబాబు నాయుడు ఈరోజు ఘటనా స్థలం అచ్యుతాపురం ని సందర్శించి మృతులు, బాధితుల కుటుంబాలను పరామర్శిస్తారు. ఈ పేలుడు సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో జరిగిన ప్రాణనష్టం గురించి తెలుసుకుని తీవ్ర వేదనకు గురయ్యానని రాష్ట్రపతి సామాజిక మాధ్యమం పోస్ట్  లో తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ  కూడా ఈ దుర్ఘటన పట్ల  ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి  కుటుంబాలకు  ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు,  గాయపడిన వారికి   50 వేల రూపాయల నష్ట      పరిహారం అందిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు సంతాపం

తెలిపిన ప్రధానమంత్రి గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.
NSD

**ASSAM:**

అస్సాంలో ముస్లిమ్ వివాహలు, విడాకుల నమోదు చట్టం 1935 నిబంధనలను రద్దు చేసే బిల్లును క్యాబినేట్ నిన్న ఆమోదించింది. రాష్ట్రం ఈ ఏడాది ప్రారంభంలో ఈ చట్టాన్ని రద్దు చేయాలని నిర్ణయించి, నిన్న జరిగిన సమావేశంలో ఈ బిల్లు అమలుకు ఆమోదం కతెలిపింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అదనపు భద్రతలను జోడించి, అస్సాం మహిళలకు న్యాయం జరిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తెలిపారు. రానున్న అసెబ్లీం సమావేశాల్లో ఈ కొత్త బిల్లును ప్రవేశపెడతారు.

**NSD**

**BANGLADESH-ECONOMY**

బంగ్లాదేశ్ లో ప్రజల ఆర్థిక స్థితి, ద్రవ్యోల్బణం వంటి ఆరు ప్రధాన అంశాల్లో  ప్రాధాన్యతపై - శ్వేత పత్రాన్ని ప్రచురించాలని తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థికవేత్త దేబ ప్రియ భట్టాచార్య, ఇతర ఆర్థిక వేత్తల బృందానికి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ శ్వేతపత్రాన్ని విడుదల చేస్తారు. తాము అధికారం చేపట్టిన 90 రోజుల్లో ఈ శ్వేత పత్రాన్ని విడుదల చేస్తామని, ప్రధాన సలహా కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలు, ఉన్నతంగా దేశాన్ని తీర్చిదిద్దే అంశాలు ఈ శ్వేతపత్రంలో ఉంటాయి.
NSD

**RGKAR HOSPITAL:**

కోల్‌కతా ఆస్పత్రి లో జరిగిన హత్యాచార  ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీల వద్ద..... జూనియర్ డాక్టర్లపై దాడులకు అవకాశం లేకుండా స్థానిక పోలీసులతో సెక్యూరిటీ పెంచాలని ......  కమిషనర్లు, ఎస్పీలకు డీజీపీ కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది.

NSD

## MAHARASHTRA

మహారాష్ట్ర, థానే జిల్లా ఘట్‌కోపర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఇటీవల ఇద్దరు మైనర్ బాలికలపై లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో , రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఒక నిర్వాహకున్ని నియామించేందుకు ఆమోదం తెలిపింది. ఇటీవలి సంఘటనల నేపథ్యంలో పాఠశాల విద్యార్థులకు భద్రతను కల్పించేందుకు ఈ ఉత్తర్వులు జారీ చే శారు. నెల రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోన్ని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించింది. కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగులను నియమించేటప్పుడు అత్యంత అప్రమత్తంగా ఉండాలని , నిర్ణీత ప్రక్రియను అనుసరించి పోలీసులచే త ధృవీకరించబడాలని పాఠశాల యాజమాన్యాలను ఆదేశించారు.

NSD

**IMD:**

రానున్న నాలుగు రోజుల్లో దేశంలోని తూర్పు , పశ్చిమ , వాయువ్య మధ్య ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది. రానున్న ఏడు రోజుల్లో దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఆ శాఖ తెలియజేసింది. రానున్న 24 గంటల్లో అల్పపీడన ప్రభావం వలన అస్సాం, మేఘాలయ, త్రిపురలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా , ఢిల్లీ పరివాహక ప్రాంతాల్లో ఈ ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి.

NSD

## JITENDRA - NATIONAL SPACE DAY

దేశ వ్యాప్తంగా రేపు మొట్ట మొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవం 2024 జరుపుకుంటారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న ప్రధాన కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు. న్యూఢిల్లీలో నిన్న అంతరిక్ష శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత సంవత్సరం ఇదే రోజున చంద్రయాన్- 3 యాత్ర సురక్షితంగా ముగిసిందని, విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై దిగిందని గుర్తు చేశారు. దీంతో మన దేశం - చంద్రునిపై కాలు మోపిన నాల్గవ దేశమైందని , దక్షిణ ధృవంపై వాలిన తొలి

దేశమైందని అన్నారు. అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వచ్చే పదేళ్ళలో ఐదు రెట్లు పెరిగి 44 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.

NSD

**MANDAVIYA FIBA SELECTION**

అండర్-18 బాస్కెట్ బాల్ వరల్డ్ కప్ 2024, FIBA లో ఎంపికైన క్రీడాకారులు ఆహనా జార్జ్, ఆనయా భావ్ సర్, గుంజన్ మంత్రి కి - కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సు ఖ్ మాండవీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ టోర్నమెంట్ హంగేరీ లోని , డేబ్రేసన్ లో ఈనెల 26వ తేదీన ప్రారంభమవుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'ఖేలో ఇండియా' కార్యక్రమంలో వీరి ఎంపిక ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని , క్రీడాకారుల సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం విజయం సాధిస్తుందన్నారు . ప్రధానమంత్రి నరేంద్ర మో దీ నాయకత్వంలో 'ఖేలో ఇండియా ' ఉన్నత స్థాయికి డాక్టర్ మాండవీయ విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**MANN KI BAAT:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనస్సులోని ఆలోచనలను దేశ , విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈనెల 25న ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతి నెల ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో 113వ సంచిక. ప్రజలు 1800-11-7800 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి తమ ఆలోచనలు, సూచనలను రికార్డ్ చేయవచ్చు.

NSD

**PM POLAND:**

Prime Minister Narendra Modi who is on an official visit to Poland will hold delegation level talks with his Polish counterpart Donald Tusk in Warsaw today. The two leaders are expected to review bilateral relationship and exchange views on range of issues. The meeting between the two sides will also offer an opportunity to explore other avenues. Mr Modi will also call on President of Poland Andrzej Duda. Prior to that, Prime Minister Modi will be accorded ceremonial welcome. He will also lay wreath at Tomb of the Unknown Soldier. He will also interact with business leaders and Polish

influencers.

**PARAS: ANJALI MP-I 22.8.24**

**AP CM- REACTOR EXPLOSION PROBE**

In Andhra Pradesh, death toll has reached 17 in yesterday's reactor explosion at Essentia Pharma Company in Achyutapuram SEZ of Anakapalli district. Chief Minister N. Chandrababu Naidu has announced that a high-level investigation would be conducted to determine the cause of the accident, with strict action to be taken against the factory management if found negligent. He held a teleconference with district officials, industries department, health department officials, district public representatives, and ministers last night to discuss the aftermath of the tragic accident. The CM was briefed on the status of the injured and the treatment being administered. During the meeting, officials provided preliminary details regarding the potential causes of the accident, including human error in plant management and structural defects in the plant's construction. They also expressed concern over the inadequate response from the pharma company's management following the incident. The Chief Minister emphasized the importance of saving lives and instructed that doctors from all departments be made available to provide the best possible care to the victims. He also suggested the use of air ambulances to transport critically injured individuals to advanced medical facilities in Visakhapatnam or Hyderabad if necessary. The Chief Minister expressed deep sorrow over the loss of lives and assured that the government will take full responsibility for supporting every victim. Mr. Naidu is scheduled to visit Achyutapuram today, where he will meet with the families of the deceased and those injured in the accident. He will also inspect the accident site to assess the situation.

<><>**ALLU MURALI/VIJAYWADA/MAIL/0700**

**PARAS MP-I 22.08.2024**

**PREZ- AP INCIDENT PM EX-GRATIA**

President Droupadi Murmu has expressed her condolences over the loss of lives in a mishap at a factory in Anakapalli district of Andhra Pradesh. In a social media post, the President expressed that she is deeply anguished to know about the loss of lives in the incident. The President extended wishes for speedy recovery of the injured.

**<><>RAHISUDDIEN/0806**

**PARAS MP-I 22.08.2024**

**PM EX-GRATIA- AP INCIDENT**

Prime Minister Narendra Modi has expressed distress over the loss of lives in a mishap at a factory in Anakapalli district of Andhra Pradesh. In a social media post, the Prime Minister office announced an ex-gratia of two lakhs rupees from Prime Minister's National Relief Fund to the next of kin of each deceased and 50 thousand rupees to the injured. The Prime Minister extended condolences for people who lost their lives in the incident and wished speedy recovery of the injured.

**<><>RAHISUDDIEN/0800**

**PARAS MP-II 22.08.2024**

**MANDAVIYA FIBA SELECTION**

Union Minister of Youth Affairs and Sports Dr Mansukh Mandaviya has congratulated Aahana George, Aanaya Bhavsar, and Gunjan Mantri for their selection in the FIBA 3x3 Under-18 Basketball World Cup 2024. The tournament is scheduled to begin in Debrecen, Hungary from 26th of this month. In a social media post yesterday, Dr Mandaviya hailed the Khelo India initiative of the government and said the selection highlights the program's success in developing top talent. He also said that under the leadership of Prime Minister Narendra Modi, the Khelo India initiative is soaring.

<><>**CHIRAG/NET/0727 HRS**

**PKM:: KAMINI DP-II 22.08.2024**

**BANGLADESH-ECONOMY**

In Bangladesh, the interim government has taken a decision to publish a white paper on the state of the economy in six priority areas, including public finance, inflation, and food management. An economist and a distinguished fellow of the Centre for Policy Dialogue (CPD), Debapriya Bhattacharya will be the chief of a panel of economists and eminent citizens, who will come up with the white paper. In a statement, Chief Adviser's office said that the committee will publish the white paper within 90 days after taking charge. The proposed white paper will reflect the overall picture of the current economy, including the government's strategic actions on economic matters, the implementation of sustainable development goals, and the transition from Least Developed Country status.

<><<><>**Navalsang Parmar/ Dhaka/MAIL/1055 HRS**